క్లుప్తంగా

నేడు కొత్త నేర చట్టాలపై అవగాహన సదస్సు

ఖమ్మంలీగల్: నగరంలోని ఓ హోటల్లో అడ్వకేట్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యాన నేడు (బుధవారం) ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు కొత్త నేర చట్టాలపై అవగాహన సదస్సు నిర్వహించను న్నట్లు సీనియర్ న్యాయవాది బిచ్చాల తిరుమల రావు సాహస్ సొసైటీ అధ్యక్షుడు, న్యాయవాది తాళ్లూరు దిలీప్ తెలిపారు. ఈ సదస్సులో భార తీయ న్యాయ సంహిత, భారతీయ నాగరిక్ సురక్ష సంహిత, భారతీయ సాక్ష్యా అధినీయం చట్టాలపై అవగాహన కల్పిస్తున్నామన్నారు.

ఆంక్షలు లేకుండా రుణమాఫీ చేయాలి

కామేపల్లి: రైతులందరికీ ఎటువంటి ఆంక్షలు లేకుండా రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని కొండాయిగూడెం పెద్ద చెరువు ఆయకట్టు మాజీ చైర్మన్ యలమద్ది అప్పారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పండితాపురం గ్రామంలో విలేకర్లతో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు రైతులందరికీ రైతుబంధు, రుణమాఫీ చేస్తామని చెప్పి ఇప్పుడు 10 ఎకరాల లోపు వారికే రైతుబంధు, రేషన్‌కార్డు ఆధారంగా రుణమాఫీ అంటూ కోతలు పెట్టడం సరైంది కాదని విమర్శించారు.రైతుల నుంచి అభిప్రాయ సేకరణ అంటూ ప్రభుత్వం పథకాలు అమలు చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. అర్హు లైన రైతులకు వెంటనే పట్టాదారు పాస్ పుస్త కాలు అందించి వారికి రుణాలు మంజూరు చేసి ఆదుకోవాలని కోరారు.

ట్రిపుల్ ఐటీలో సీటు


నవీన్‌కుమార్

కామేపల్లి: మండలంలోని పండితాపురం గ్రామానికి చెందిన కంటు నవీన్‌కుమార్ బాసర ట్రిపుల్ ఐటీలో సీటు సాధించాడు. నిరుపేద కుటుంబానికి చెందిన నవీన్ కుమార్ కొమ్మినేపల్లి హైస్కూల్‌లో చదవగా.. సీటు సాధించడంపై మంగళ వారం ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయు లు,గ్రామస్తులు అభినందించారు.

ఎస్‌ఐకు సన్మానం

రఘునాథపాలెం: రఘునాథపాలెం పోలీస్ స్టేషన్‌లో ఎస్‌ఐగా విధులు నిర్వహిస్తున్న సురేష్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈమేరకు మంగళ వారం పోలీస్ స్టేషన్‌లో ఇన్‌స్పెక్టర్ శ్రీహరి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

పది మంది కార్యదర్శుల బదిలీ

నేలకొండపల్లి: సాధారణ బదిలీల్లో భాగంగా మండలంలోని వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులకు స్థానచలనం కలిగింది. మండ లం నుంచి పది మంది కార్యదర్శులు ఇతర ప్రాంతాలకు బదిలీ కాగా, ఇతర ప్రాంతాల నుం చి తొమ్మిది మందిని ఇక్కడకు కేటాయించారు. కాగా, మండలంలోని బుద్దారం, పైనంపల్లి, ఆరె గూడెం, అనాసాగారం, ముజ్జుగూడెం, శంకర గిరి తండా, కోరట్లగూడెం, కొంగర, అమ్మగూ డెం, నాచేపల్లి జీపీ కార్యదర్శులు బదిలీల జాబితాలో ఉన్నారు.

పరామర్శ

నేలకొండపల్లి: మండలంలోని రాజేశ్వరపురంలో ఇటీవల మృతి చెందిన బండారు వెంకయ్య కుటుంబాన్ని మంగళవారం తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పరామర్శిం చారు. ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించ డమే కాక వెంకయ్య కుమారుడు, తెలంగాణ ఉద్యమ నాయకుడు వీరబాబును ఓదార్చారు. నాయకులు పల్లా ప్రవీణ్‌రెడ్డి, వల్లమల్ల కృష్ణ, మందా సురేష్, పడాల సతీష్, కల్లెట్లపల్లి శోభన్ బాబు, వడ్లమూడి సంపత్, దండా రంగయ్య, బోనగిరి కిరణ్, వెంకటేశ్వర్లు, నాగేశ్వరరావు, వీరభద్రం, ఉమేష్ పాల్గొన్నారు.

ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఖమ్మంరూరల్: పేదలకు రేషన్ కార్డులతో పాటు ఇళ్లు, ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మాస్‌లైన్ పాలేరు డివిజన్ కార్యదర్శి బందెల వెంకయ్య కోరారు. మండలంలోని ఎం.వెంకటాయపాలెంలో మం గళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కేసీఆర్ నిరంకుశ పాలన పోయి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, అయినా గత ఏడు నెలలుగా హామీలు నెరవేరలేదన్నారు. ప్రజా సమస్యలపై ఈనెల 22న తహసీల్దార్ కార్యాలయాల వద్ద, 29న కలెక్టరేట్ ఎదుట జరిగే ధర్నాలను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నాయకులు నాగేశ్వరరావు, మల్లయ్య, వెంకన్న, యాదగిరి, లలిత, సత్య వతి, రూపా, సత్యం రాందాసు పాల్గొన్నారు.

కఠినంగా శిక్షించాలి

ఖమ్మంమయూరిసెంటర్: వైద్య వృత్తికి మచ్చతె చ్చేలా, కన్న బిడ్డలను, కట్టుకున్న భార్యను హత్య చేసిన ప్రవీణ్‌ను, హత్యకు ప్రేరేపించిన ఆయన ప్రియురాలు సోని ఫ్రాన్సెస్‌ను కఠినంగా శిక్షించాలని పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు జాటోత్ ప్రేమ్‌సింగ్ డిమాండ్ చేశారు. మంగళవారం స్థానిక రామనర్సయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వ హించిన పీవైఎల్ ముఖ్య నాయకుల సమావేశం లో ఆయన మాట్లాడారు. ప్రవీణ్ ఫిజియోథెరపీ డాక్టర్ లైసెన్స్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. సంఘ నాయకులు మంద సురేష్, భరత్, మక్కా రవీందర్, జి.అశోక్, లక్ష్మణ్ తదిత రులు పాల్గొన్నారు.

ఉండేదెట్లా.. వేగేదెట్లా?

జనావాసాల్లో భారీ వాహనాలు

- లారీ డ్రైవర్లు, సిబ్బంది ప్రవర్తనతో ప్రజలు బెంబేలు
- మద్యం మత్తులో ఘర్షణలు, అసాంఘిక కార్యకలాపాలు
- రాత్రి వేళల్లో హెచ్చుమీరుతున్న ఆకతాయిల ఆగడాలు
- పెట్రోలింగ్ పెంచాలని వేడుకోలు


వెంపటినగర్ కాలనీ సమీపంలో ఆగిన లారీలు

ఖమ్మంరూరల్: మండలంలోని వరంగల్‌క్రాస్ రోడ్ ఏరియాలో జనావాసాల మధ్య ట్రాన్స్‌పోర్టు లారీలు, వాటి సిబ్బంది వ్యవహరిస్తున్న ప్రవర్తనతో సమీపంలోని వెంపటినగర్ తదితర కాలనీవాసులు భయాందోళన చెందుతున్నారు. వెంపటినగర్‌కు సమీపాన ఉన్న కాలనీవాసులు తమ ఇళ్ల నుంచి బయటకు వెళ్లాలంటే ఈ వాహనాలను దాటాల్సి ఉంటుంది. ప్రధానంగా పగలు కూడా మహిళలు ఒంటరిగా వెళ్లలేని పరిస్థితి నెలకొనడంతో కాల నీవాసులు తీవ్ర భయాందోళనకు గురవుతున్నారు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన భారీ లారీలు కాలనీకి సమీపాన నిలిపి రాత్రి వేళల్లో లారీ డ్రైవర్లు, సిబ్బం ది అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

రాత్రయితే హడల్..

కాలనీ సమీపాన ఉన్న వెంచర్లలో రాత్రి వేళల్లో ఆక తాయిలు, లారీ డ్రైవర్లు మద్యం తాగడం, ఘర్ష ణలకు దిగడం పారిపాటిగా మారింది. మద్యం మత్తులో వెర్రి కేకలు వేయడం, అరుపులు, కేకలతో ఈ ప్రాంతమంతా భయంకరంగా ఉంటోంది. ఆ సమయాన ఒంటరిగా ఎవరైనా బయట నుంచి కాల నీకి, కాలనీ నుంచి బయటకు వెళ్లాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని వెళ్లాల్సిందే. ఏదైనా చెబుదామంటే బయట రాష్ట్రాల నుంచి వచ్చే వారు కావడంతో వారికి ఎలా చెప్పాలో అర్థంకాక జనం సతమతమవుతున్నారు. ఒక వేళ సాహసించి చెబుదామంటే వారు దాడి చేస్తారేమోనని కాల నీవాసులు భయకంపితులవుతున్నారు. గతంలో ఈ ప్రాంతంలో ఇదే సమస్యపై లారీ డ్రైవర్లను మంద లించిన వారిపై డ్రైవర్లు దాడులకు పాల్పడిన సంఘ టనలు జరిగాయి.

ఫిర్యాదులపై పట్టింపు కరువు..

లారీ డ్రైవర్లు, సిబ్బంది, ఆకతాయిల ప్రవర్తనతో సమీపాన నివాసముంటున్న కాలనీవాసులు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయమై రూరల్ పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోవడంలేదని కాలనీవాసులు వాపోతు న్నారు. ఇప్పటికైనా పోలీస్ ఉన్నతాధికారులు కల్పిం చుకొని కాలనీకి సమీపాన లారీలు నిలుపుదల చేయకుండా చూడాలని, రాత్రి వేళల్లో ఈ ప్రాంతం లో పెట్రోలింగ్ పెంచాలని కోరుతున్నారు.

అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా బైపాస్..

ఇక ఏదులాపురం స్టేజీ నుంచి నాయుడు పేట బైపాస్ వరకు రాత్రి వేళల్లో పలు అసాంఘిక కార్యకలాపాలు నిత్యకృత్యంగా జరుగుతూనే ఉంటాయి. బైపాస్ రోడ్‌లోని పెట్రోల్ బంక్‌ల సమీపాన ఓ కిల్లీ కొట్టులో గంజాయి అమ్ముతూ.. ఓ మహిళ పోలీసు లకు పట్టుబడిన సంగతి తెలిసిందే. గతంలో గంజాయి అమ్మకాలు కొనసాగిస్తున్నారనే కారణంతో ముగ్గురు యువకులను నల్గొండ జిల్లా నుంచి వచ్చిన ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ పోలీసులు అదుపులోకి తీసుకొని జైలుకు పంపారు. అంటే మొత్తం మీద బైపాస్ రోడ్ అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారిందనే విషయం జరిగిన సంఘటన లను బట్టి యదార్థమని తెలుస్తోంది.

వింతగా ప్రవర్తిస్తున్నారు..

రాత్రి వేళల్లో మాకా లనీకి సమీపాన లారీలు ఆపడం , అక్కడే వారు వింతగా ప్రవర్తించడంతో మహిళలు ఇంటి నుంచి బయటకు రావాలంటేనే భయపడుతు న్నారు. ఖమ్మంలో పనులు ముగించుకొని రాత్రి సమయాన ఒంటరిగా ఈ ప్రాంత నుండే కాలనీకి రావాల్సి ఉంటుంది. ఆ సమయాన ఆకతాయిలు ప్రవర్తించే తీరుతో బెంబేలెత్తిపోతున్నారు.

– శ్రీకాంత్, కాలనీవాసి

పెట్రోలింగ్ పెంచాలి..

రాత్రి సమయాన ఈ ప్రాంతంలో పలువురు మద్యం సేవించడం, అరుపులు, కేకలు వేయడంతో అసలు ఏం జరుగుతుందో అర్థం కాక భయపడాల్సి వస్తుంది. అర్ధరాత్రి దాకా కాలనీ పక్కనే ఉన్న వెంచ ర్‌లో గుంపులు గుంపులుగా బండ్లు వేసుకొని రావడం, అక్కడ తాగడం ఘర్షణలకు పాల్పడుతు న్నారు. రాత్రి వేళల్లో పెట్రోలింగ్ పెంచాలి.

– రమేష్‌బాబు, బైపాస్ రోడ్

చర్యలు తీసుకుంటున్నాం..

మండలంతో పాటు ప్రధానంగా వరంగల్ క్రాస్‌రోడ్ ఏరియాలో పగటి పూట బ్లూకోట్ పోలీసు లతో పాటు రాత్రి వేళ ప్రత్యేకంగా పోలీస్ సిబ్బం దితో పెట్రోలింగ్ చేస్తున్నాం. గతంలో ఈ విష యమై ఇతర రాష్ట్రాల లారీ డ్రైవర్లకు కౌన్సెలింగ్ కూడా ఇచ్చాం. ఎలాంటి అసాంఘిక కార్యకలాపా లు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నాం.

– రామారావు, ఖమ్మంరూరల్ ఎస్‌ఐ

ఇక గ్రామాల్లోనే భూ సార పరీక్షలు


మట్టి నమూనా పరీక్షను వివరిస్తున్న అధికారులు

తిరుమలాయపాలెం: సాగు బాగు కార్యక్రమంలో భాగంగా డిజిటల్ గ్రీన్ సంస్థ ఆధ్వర్యాన డేటా ఆపరే టర్లకు ఇచ్చిన మట్టి పరీక్షల యం త్రాలతో ఇక గ్రామాల్లోనే భూ సార పరీక్షలు నిర్వహించను న్నారు. మంగళవారం ఈ మేరకు తిరుమలాయపాలెంలోని రైతు వేదికలో సంస్థ ఐఆర్‌ఏ శాస్త్రవేత్తల సమక్షంలో మట్టి నమూనాల సేక రణ, పరీక్ష విధానంపై ఆపరే టర్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏడీఏ విజయ్‌చందర్ మాట్లాడుతూ.. భూసార పరీక్షలతో రైతులు పం టలకు కావాల్సిన మోతాదులో ఎరువులు అందించి పెట్టుబడి ఖర్చుని తగ్గించుకోవచ్చని తెలిపారు. ఖమ్మం, మహ బూబాబాద్ జిల్లాల రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో మండల వ్యవసాయా ధికారి సీతారాంరెడ్డి, డిజిటల్ గ్రీన్ సంస్థ ప్రతినిధి జ్యోతి, యశోద తదితరులు పాల్గొన్నారు.

'రాయల'కు ఘన స్వాగతం..


రాయలను గజమాలతో సత్కరిస్తున్న దృశ్యం


రాయలను సన్మానిస్తున్న కమ్మ మహాజన సంఘం నేతలు

నేలకొండపల్లి/ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంస హకారనగర్: రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్‌గా ఇటీ వల బాధ్యతలు స్వీకరించిన రాయల నాగేశ్వరరావు మంగళవారం తొలిసారి జిల్లాకు వచ్చారు. ఈ సంద ర్భంగా ఆయనకు జిల్లా సరిహద్దు పైనంపల్లి వద్ద కాంగ్రెస్ నాయకులు స్వాగతం పలకగా, రాయల కాసేపు ట్రాక్టర్ నడిపారు. ఆపై నేలకొండపల్లి వరకు బైక్ ర్యాలీ నిర్వహించిన నాయకులు ఆయనను గజమాలతో సన్మానించారు. నాయకులు బచ్చల కూరి నాగరాజు, జెర్రిపోతుల అంజిని, యడవల్లి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, యడవల్లి సైదులు, గరిడేపల్లి రామారావు, బోయిన వేణు, కడి యాల నరేష్, వడ్డె జగన్, యడవల్లి తిరపయ్య, బొల్లి నేని వెంకటేశ్వర్లు, మామిడి సుభద్ర, బోయిన నాగ రాణి తదితరులు పాల్గొన్నారు. అలాగే కమ్మ మహాజన సంఘం బాధ్యులు, టీఎస్జీఓస్, పీఆర్టీయూ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి సన్మానించారు. ఈ కార్యక్ర మాల్లో సంఘ కార్యదర్శి గోడవర్తి నాగేశ్వరరావు, సం ఘ బాధ్యులు బండి మాదవరావు, నల్లమోతు రఘు, పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు వై.వెంకటేశ్వర్లు, టీఎస్జీఓస్ నాయకులు కొణిదన శ్రీనివాస్, జైపాల్, దుర్గాప్రసాద్, తాళ్లూరి శ్రీకాంత్, రవిచంద్ర, మూర్తి, చైతన్య, రాజ్‌కుమార్‌తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి

ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమెట్ల వినోబానవోదయ కాలనీ ప్రజల సమ స్యలు పరిష్కరించాలని గ్రామీణ పేదల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పడిగ ఎర్రయ్య డిమాండ్ చేశారు. మంగళవారం ఖమ్మం ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాల నీలో నీళ్లు, కరెంట్ లేక ఇబ్బందిపడుతున్నా.. ప్రభు త్వం మాత్రం పట్టించుకోవటం లేదన్నారు. కోర్టు ఇచ్చిన ఆదేశాలు కూడా అమలుకు నోచుకోవడం లేదని పేర్కొన్నారు. వినతి పత్రం ఇవ్వాలని ప్రజలు చేస్తున్న ప్రదర్శనకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని, తమ కాలనీపై తప్పుడు ఆరోపణలు చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కల్తీ రామచంద్రయ్య, సభ్యులు కుంజ కృష్ణయ్య, షేక్.అక్తరున్నిసాబేగం, పద్మ, నాగ మణి, సత్యనారాయణ, వెంకటనర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ మల్టీ పర్పస్ వర్కర్ మృతి

నేలకొండపల్లి: మండలంలోని బోదులబండ గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ పొట్టపింజర తేరీజా (45) మంగళవారం మృతి చెందింది. రోజువారిలాగే మంగళవారం విధుల్లోకి వెళ్లగా.. కొద్దిసేపటి తరు వాత కడుపు నొప్పి అని కార్యదర్శి ఆర్.నాగరాజుకు చెప్పింది. దీంతో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి, ఆపై ఖమ్మం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించగా.. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందింది. కాగా, మృతు రాలికి కుమారుడు, కుమార్తె ఉండగా.. ఆమెకు గ్యాస్ సమస్య ఉన్నట్లు స్థానికులు చెబుతున్నారు. మృతదే హాన్ని ఎంపీడీఓ ఎం.యర్రయ్య, మండల పం చాయతీ అధికారి శివ, తదితరులు సందర్శించి నివాళులర్పించారు.

మొక్కలు నాటి సంరక్షించండి

కూసుమంచి: మొక్కలను నాటి వాటిని సంరక్షించి భావి తరాలకు ఆరోగ్యకర వాతావరణాన్ని అందిం చాలని ఎంపీడీఓ వేణుగోపాల్‌రెడ్డి అన్నారు. మంగళ వారం కూసుమంచి గ్రామ పంచాయతీ కార్యాల యంలో నిర్వహించిన వన మహోత్సవ కార్యక్రమం లో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. ఊరూరా మొక్కలు నాటి ప్రభుత్వ లక్ష్యాన్ని నెరవేర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ మాదాసు ఉపేందర్, ఈజీఎస్ ఏపీఓ అప్పారావు, పలు శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

ప్లాస్టిక్ రహిత సమాజానికి పాటుపడాలి

ఖమ్మం సహకారనగర్: ప్లాస్టిక్ రహిత సమాజంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ శ్రీవిద్య అన్నారు. మంగళ వారం నగరంలోని శ్రీవిద్యానికేతన్ సీబీఎస్ఈ పాఠశాలలో గ్రీన్ ఇండియా మిషన్‌లో భాగంగా మొక్కలు నాటిన సందర్భంగా ఆమె మాట్లాడారు. మొక్కను నాటడంతో పాటు సంరక్షించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీజీఎం చేతన్ మాదూర్, కో ఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపాల్ వి.విజయ్, డీస్ ప్రకాశరావు, ప్రైమరీ ఇన్‌చార్జ్ సుజాత తదితరులు పాల్గొన్నారు.

డివిజన్లలో మేయర్, కమిషనర్ పర్యటన

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంఅర్బన్: నగరం లోని డివిజన్లలో నెలకొన్న సమస్యల పరిశీలనకు మేయర్ పునుకొల్లు నీరజ, కేఎంసీ కమిషనర్ అభిషేక్ అగస్త్య విస్తృతంగా పర్యటించారు. ఈమేరకు మంగ ళవారం నగరంలోని 24వ డివిజన్‌లో వనమహో త్సవంలో మేయర్ మొక్కలు నాటారు. కేఎంసీ అసి స్టెంట్ కమిషనర్ ఎ.సంపత్‌కుమార్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, చామకూరి వెంకటనారాయణ, కళాశాల ప్రిన్సిపాల్ విజయకుమారి, హెచ్ఎం డాన్ బస్కో పాల్గొన్నారు. అలాగే 11వ డివిజన్ కవిరాజ్‌న గర్‌లో పర్యటించిన మేయర్ మాట్లాడుతూ.. మురుగు నీరు నిల్వలేకుండా పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని, ఖాళీ స్థలాలు, బిల్డింగ్ యజమానులకు నోటీసులు, జరిమానాలు విధించాలని ఆదేశిం చారు. కార్పొరేటర్ సరిపుడి రమ సతీష్, ఏఈ.శ్రీని వాస్, శానిటేషన్ ఇన్‌స్పెక్టర్ శంకర్, డివిజన్ నాయ కులు తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్ పర్యటన..

నగరంలోని 15వ డివిజన్‌లో మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య మంగళవారం పర్యటిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్‌లో చెత్త సేకరణ డోర్ టు డోర్ కలెక్షన్ ప్రతీరోజు జరగాలన్నారు. నిల్వ నీటిలో ఆయిల్ బాల్స్ వేయాలని, బావుల్లో బ్లీచింగ్ చల్లాలని సిబ్బం దిని ఆదేశించారు. కార్పొరేటర్ రావూరి కరుణ సైదు బాబు, స్థానికులు పాల్గొన్నారు.

రోడ్లు, డ్రెయినేజీలు నిర్మించాలని వినతి..


మేయర్‌కు వినతిపత్రం అందిస్తున్న దృశ్యం

ఖమ్మంమయూరిసెంటర్/ఖమ్మంవన్‌టౌన్: రాపర్తి నగర్‌లోని విద్యానగర్ రోడ్డు నంబర్ 5, 6లలో నెల కొన్న సమస్యలను పరిష్కరించాలని కమిషనర్, మేయర్‌లకు స్థానికులు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానికులు శెట్టి రంగారావు, నల్లమల వేణు, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, ఎం.సింహారెడ్డి, పోట్ల వెంకటేశ్వర్లు, బి.ఉపేం దర్, టి.నారాయణ, సత్యనారాయణ, ఎస్.భాస్క ర్, బోడ వీరన్న తదితరులు పాల్గొన్నారు.

వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌లో అద్దె షాపుల వేలం


మార్కెట్ గేటుకు కట్టిన వేలం ప్రకటన బ్యానర్

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని కొత్త బస్టాండ్ పక్కన గల వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్‌లో ఖాళీగా ఉన్న షాపులను అద్దెలకు ఇచ్చేందుకు ఈ నెల 18న వేలం పాట నిర్వహిం చాలని కేఎంసీ అధికారులు నిర్ణయించారు. మార్కెట్‌లో నాన్‌వెజ్ షాపులు 17, జనరల్ షాపులు 6 ఖాళీగా ఉన్నాయని, వాటిని వేలం ద్వారా మూడేళ్ల పాటు అద్దెలకు ఇవ్వబడుతుం దని పేర్కొంటూ కమిషన్ పేరుపై మార్కెట్‌లో బ్యానర్లను ఏర్పాటు చేశారు. 18న ఉదయం 11 గంటలకు కేఎంసీ కార్యాలయంలో ఈ వేలం నిర్వహించనుండగా.. వేలంలో పాల్గొనే వారు డిపాజిట్‌గా రూ.10వేలు చెల్లించాలని, వేలంలో షాపును పొందిన వారు రూ.25వేలు సెక్యూరిటీ డిపాజిట్‌తో పాటు మూడు నెలల కిరాయి చెల్లించాలని అధికారులు తెలిపారు.

అంగన్‌వాడీ కేంద్రాలను వినియోగించుకోవాలి

నేలకొండపల్లి: అంగన్‌వాడీ కేంద్రాలను వినియోగిం చుకోవాలని తిరుమలాయపాలెం ఐసీడీఎస్ ఏసీడీ పీఓ కనకదుర్గ సూచించారు. మండలంలోని బుద్దారంలో మంగళవారం అమ్మ మాట-అంగన్ వాడీ బాట కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి తిరిగి కేంద్రాలలో చేర్పించాలని ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కేంద్రాలలో చిన్నారులకు ఆటపాటలతో పాటు గర్భిణులు, బాలింతలకు పౌష్టికాహారం లభిస్తుందని తెలిపారు. సూపర్‌వైజర్లు పార్వతి, నాగమణి, అంగన్‌వాడీ టీచర్లు నాగమణి, ప్రమీలా, ఏఎన్ఎంలు, ఆశా కార్య కర్తలు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

రోడ్లకు మరమ్మతులు చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: నగరంలోని అంతర్గత రోడ్లు మరమ్మతులకు గురై అధ్వానంగా ఉన్నా యని, వెంటనే వాటికి మరమ్మతులు చేపట్టాలని సీపీఐ నాయకుడు మహ్మద్ సలాం అధికారులను డిమాండ్ చేశారు. మంగళవారం నగరంలోని సరిత క్లీనిక్ సెంటర్, కొత్త బస్టాండ్, శ్రీదేవి ఆస్పత్రి తదితర ప్రాంతాల్లో రోడ్లను సీపీఐ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా సలాం మాట్లా డుతూ.. అంతర్గత రోడ్లన్నీ గుంతలు పడి ఇబ్బంది కరంగా ఉన్నా.. వాటిని పట్టించుకోవడం లేద న్నారు. రోడ్లకు వెంటనే మరమ్మతులు చేయిం చాలని, అవసరమైన ప్రాంతాల్లో కొత్త రోడ్లు నిర్మిం చాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు యానాలి సాంబశివరెడ్డి, గాదె లక్ష్మీనారాయణ, చానా, జ్వాలా నరసింహారావు, ఎండీ మజీద్, డి.శే ఖర్, ఎండీ అబిద్, పుల్లయ్య, దుర్గానాథ్ తదితరు లు పాల్గొన్నారు.

చెరువుబజార్‌లో ఘనంగా పీరీల ఊరేగింపు

ఖమ్మంగాంధీచౌక్ : నగరంలోని 21వ డివిజన్ చెరువు బజార్‌లో హజరత్ ఆలీ అబ్బాస్, షాఖాసీం ఆషర్ ఖానాలో మంగళవారం పీరీల పండుగ వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీరీలను ఊరేగించారు. అనంతరం ప్రత్యేక ప్రార్థన లు చేశారు. కార్యక్రమంలో ముజావర్ సలీం, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.


పీరీల వద్ద ముస్లింలు

రెండో ఏఎన్‌ఎంలను రెగ్యులర్ చేయాలి

ఖమ్మంమయూరిసెంటర్: తెలంగాణలోని నేషనల్ హెల్త్ మిషన్‌లో పనిచేస్తున్న రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని కోరుతూ ఏఐటీయూసీ ఆధ్వర్యాన ఈ నెల 18న ఎన్‌హెచ్ఎం కమిషనరేట్ వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు సంఘ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట రామాంజనేయులు తెలిపారు. మంగళవారం ఖమ్మంలోని గిరి ప్రసాద్‌భవన్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండో ఏఎన్ఎంలను రెగ్యులర్ చేయాలని పోరాటం చేసినా గత బీఆర్ఎస్ ప్రభుత్వం పట్టించుకోలేదని, నిరవధిక సమ్మె చేపట్టిన నాడు ఏఎన్ఎంల సమ స్యలు పరిష్కరిస్తామని కాంగ్రెస్ నాయకులు చెప్పినట్లు గుర్తుచేశారు.రెండో ఏఎన్ఎంల రెగ్యులరేషన్ సాధనే లక్ష్యంగా సంఘం పోరాడుతుందని, ధర్నాను జయప్రదం చేయాలని కోరారు. అనంతరం డిప్యూటీ డీఎంహెచ్ఓకు సంఘం ఆధ్వర్యాన వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గాదె లక్ష్మీనారాయణ, ఏఎన్ఎంలు తమ్మిశెట్టి ఉమారాణి, నాగమణి, రాజేశ్వరి, శైలజ తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల తనిఖీ

నేలకొండపల్లి: మండలంలోని మంగాపురం, చెరువుమాధారం, నేలకొండపల్లి గ్రామాలలో ఎరువులు దుకాణాలను కూసుమంచి ఏడీఏ ఎస్.విజయచంద్ర మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పలు రికార్డులను పరిశీలించి రికార్డుల ప్రకారం స్టాక్ ఉందా లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అనం తరం నేలకొండపల్లి రైతు వేదికలో నిర్వహించిన రైతు నేస్తం వీడియో కాన్ఫ రెన్స్‌లో పాల్గొని వానాకాలం పంటలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై పలువురు శాస్త్రవేత్తలు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి అరు ణకుమారి, వ్యవసాయ విస్తీర్ణాధికారులుదుర్గాభవాని, రామకృష్ణ, శిరిష, శశిరేఖ, ఉదయ్‌కిరణ్, వెంకటేష్, అరవింద్, పలువురు రైతులు పాల్గొన్నారు.

నియామకాలు

హిందూ వాహిని అధ్యక్షురాలిగా విజయరెడ్డి

ఖమ్మంగాంధీచౌక్/ఖమ్మం మామిళ్లగూడెం: జిల్లా హిందూ వాహిని సంఘటన్ మహిళా మోర్చా అధ్యక్షురాలిగా కళ్లెం విజయరెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు మంగళవారం సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు మద్దూరు భార్గవారెడ్డి నియామ కపు పత్రాన్ని పంపించారు. ఈ సందర్భంగా విజయరెడ్డి మాట్లాడుతూ..తనకు ఈ పదవి అప్పగించిన సంఘ ప్రతినిధులకు కృతజ్ఞతలు తెలిపారు.

దళిత మోర్చా జిల్లా కార్యదర్శిగా ప్రభాకర్

కూసుమంచి: కూసుమంచికి చెందిన దామల్ల ప్రభాకర్‌ను బీజేపీ అనుబంధ దళిత మోర్చా జిల్లా కార్యదర్శిగా నియమిస్తూ జిల్లా అధ్యక్షుడు సుదర్శన్ ఉత్తర్వు లు జారీ చేశారు. పార్టీ బలోపేతానికి చిత్తశుద్ధితో కృషి చేస్తానని ప్రభాకర్ పేర్కొంటూ తనకు బాధ్యతలు అప్పగించిన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.

41 వేల తమలపాకులతో బాబాకు అభిషేకం


సాయినాథుడికి తమలపాకులతో అభిషేకం

ఖమ్మంగాంధీచౌక్: గురుపౌర్ణమి వేడుకల్లో భాగంగా నగరంలోని గాంధీచౌక్ శ్రీ వరప్రధాత షిర్డీ సాయిబాబా మందిరంలో మంగళ వారం 41 వేల నాగవల్లి (తమలపా కులు) దళములతో బాబాకు అభి షేకం చేశారు. మందిర చైర్మన్ వేములపల్లి వెంకటేశ్వరరావు ఆధ్వ ర్యాన నిర్వహించిన ఈ కార్యక్రమం లో శ్రీశైలం వాసులు సాయిదాసు బాబా ప్రవచనాలు వినిపించారు. అల్లం రవికుమార్ బృందం 41 సార్లు హనుమాన్ చాలిసా పారాయణం నిర్వహించింది. ఈ కార్యక్రమాల్లో మందిర కార్యదర్శి అర్వపల్లి నిరంజన్, కోశాధికారి కురువెళ్ల జగన్మోహన్‌రావు తదితరు లు పాల్గొన్నారు. అలాగే నగరం లోని హర్కారాబావి రోడ్ రంగ నాయకుల గుట్టపై ఉన్న శ్రీ కృష్ణ సాయి ఆశ్రమంలో సాయినాథుడికి కొబ్బరి నీళ్లతో అభిషేకం చేశారు. అనంతరం కల్యాణం, సంతానం కోసం సుబ్రమణ్యేశ్వర హోమం నిర్వహించారు. సుందరకాండ శ్రీనివాస్‌చే హనుమాన్ చాలీసా పారాయణం చేశారు. ఈ కార్యక్ర మాల్లో ఆశ్రమం చైర్మన్ లగడపాటి రామారావు, నరహరి రమేష్‌కుమా ర్, పల్లఖండం వెంకటరామారావు, కన్నం రమణ, సిద్దంశెట్టి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.